# రేపు ఇందిరా గాంధీ విగ్రహ ఆవిష్కరణ

- హాజరుకానున్న పలువురి ప్రముఖులు
- కాంగ్రెస్ పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు



**కొత్తగూడెం, నవంబర్17(కెరటం ప్రతినిధి)**

ఈ నెల 19వ తేదీ మంగళవారం ఉదయం 9 గంటలకు స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా పాల్వంచ పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాల్వంచ పట్టణ పరిధిలోని దమ్మపేట సెంటర్‌లో ప్రతిష్టించబడిన ఇందిరా గాంధీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం, జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్టు కాంగ్రెస్ పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య హాజరుకానున్నారని తెలిపారు. కావున భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు నాయకులు, ముఖ్య కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని కాంగ్రెస్ పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు కోరారు.

